# కోనేటి మెట్లు



స్వాతికుమారి బండ్లమూడి

# కోనేటి మెట్లు

స్వాతికుమారి బండ్లమూడి

# Koneti metlu

- **Swathi Kumari Bandlamudi**

blog: swathikumari.wordpress.com

email: swathikumari@gmail.com

© Author

Price : ₹ 50 only.

Copies: 1000

Cover artist: Bancha Nidhi Guru (08978290552)

Printed at:

**Rainbow Print Pack**

7-1-548, Ameerpet, Hyderabad – 16

Ph : 040 23731620

**Publisher:**

SWATHI

**For Copies:**

**www.kinige.com**

**support@kinige.com**

**9440409160**

# అంకితం

కవిత్వాభిరుచిని కానుకగా ఇచ్చిన

తాతయ్య



"బండ్లమూడి సత్యన్నారాయణ" గారి స్మృతికి...

స్వాతి,

1-11-2012.

# కృతజ్ఞతలు

మూలా సుబ్రహ్మణ్యం

త్రివిక్రమ్

చావా కిరణ్

గార్లకు

# కోనేట్లో స్వాతి కిరణాలు

మీరెప్పుడైనా గమనించారా? కోనేటి మెట్లకి ఒక ప్రత్యేకత ఉంది. అవి మనల్ని కిందకి తీసుకువెళ్తాయి. లోతుల్లోకి తీసుకువెళ్తాయి. ఆ లోతుల్లో కోనేరు ఉంటుంది. ఎంతటి గోపురమైనా, చివరికి ఆకాశమైనా అందులో ప్రతిఫలించాల్సిందే! కవిత్వానికి ఇంతకు మించిన ప్రతీక ఏముంటుంది? అందుకే స్వాతి గారు తన పుస్తకానికి "కోనేటి మెట్లు" అని పేరు పెడితే ఎలా ఉంటుంది అని అడిగినప్పుడు మరేమీ ఆలోచించకండి అని చెప్పేసాను.

స్వాతి కిరణాలతో మెరిసే కోనేటిలా మనల్ని మనకి చూపించే కవితలు ఈ పుస్తకంలో చాలా ఉన్నాయి.

"అప్పటిదాకా తనలో ఉన్న మనిషి వెళ్ళిపోయినా

కాసేపలా ఊగుతూ జ్ఞాపకాల ఊయల." (హృదయము సంకెల జేసీ)

"లోతుతెలీని లోయలాంటి

ఒంటరితనంలో,

రాలిపడుతున్న

ఉసిరిచెట్టు ఆకుల మధ్య " (ఇప్పుడెందుకిలా)

“చిన్నరేఖ పక్కన మరుగుజ్జు గీతలు

కంటికి సమాంతరంగా సాగని చూపులు

ఎక్కడానికీ, దిగజారడానికీ అవే మెట్లు” (అనుమానం)

“ఒక చుక్క తేనె కోసం ఈ నాలుగు పూలమొక్కల మధ్యే

వేల మైళ్ళు తిరిగే తేనెటీగల్లాంటి జ్ఞాపకాలు.” (సమీప దూరాలు)

ప్రతి కవీ ఏదో సందర్భంలో కవిత్వం ఎందుకు రాస్తున్నాను అని ప్రశ్నించుకుంటారు. ఇది ఎవరికి వారు ఒంటరిగా ఎదుర్కోవలసిన ప్రశ్న. ఇస్మాయిల్ గారు అనేవారుట, “ప్రశ్నలు శాశ్వతం, జవాబులు మాత్రమే మారుతాయి” అని. అలాగే కవిత్వం, కళలు ఎందుకు? అన్న ప్రశ్న ఈనాటిది కాదు. రేపటితో తెగేదీ కాదు. ఐతే ప్రతి కవికీ తను కవిత్వం ఎందుకు రాస్తున్నాడు అన్న విషయం మీద స్పష్టత ఉండాలి. లావానలం కవితలో ఆ నేపథ్యం మనకి దొరుకుతుంది.

“కొడిగట్టిన ఆత్మకు కవిత్వపు కొన ఊపిరులూదుతూ

అక్షరం” (లావానలం)

ఆత్మకి ఊపిరులూదే అక్షరాలు. ఎంత చక్కటి నిర్వచనం! ఐతే ఆ అక్షరాలు కవిని ఎప్పుడు కరుణిస్తాయి? మనం కవి సమయం అన్నా, జపనీయులు సటోరి అన్నా ఆ క్షణాలకున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిందే.

“నిశ్చల తటాకం లో ఒక కొంగ తల విదిల్చి లేచినప్పుడు

జామ చెట్టుపై చిలకల గుంపు వాలి ఆకుల మధ్య నిశ్శబ్దం కదిలినప్పుడు” (ఏకాంతం)

"మీకు నచ్చిన చిత్రకారుడెవరు?" అని ప్రశ్నిస్తే "ఆకాశాన్ని నీలంగా చిత్రించినవాడు" అని చెప్పాట్ట ఓ మహానుభావుడు. నిజమైన కవి ప్రకృతిలోని అణువణువులోనూ కవిత్వాన్ని చూడగలడు. చూసిన కవిత్వాన్ని అందమైన పదచిత్రాల్లో మనకి అందించగలడు కూడా."వర్షోల్లాసం" కవితలోని కింది పంక్తుల్లా...

“చూరు కింద మా తెల్ల కోడి
రెక్కల కింద పిల్లల్ని ప్రేమ తో తడిపేస్తుంది.
నేను నాటిన విత్తనం
ఆరుబయట మొలవటానికి ఆరాటపడుతుంది.
వాన వెలుస్తుండగానే
స్మృతుల రంగులన్నీ హరివిల్లుగా మారిపోతాయి.”

స్మృతుల రంగుల్ని హరివిల్లుగా మార్చగలగడం ఒక్క కవికే తెలిసిన మంత్ర విద్య.

కవిత్వం జీవితానికి అద్దంలాంటిది. కాలం గడిచేకొద్దీ జీవితంలోనూ, ఆలోచనల్లోనూ వచ్చే మార్పును అది ప్రతిఫలించి తీరుతుంది. ఆ మార్పును స్వాతి గారి కవిత్వంలో కూడా మనం చూడొచ్చు. ఈమె కవిత్వం రెండు పార్శ్వాలుగా చీలుతుంది. సుప్రభాత

రాగాలు, మరోసారి, దృశ్యాదృశ్యాలు మొదలైన మొదట్లో రాసిన కవితల్లో భావుకత్వం, భాషాలౌల్యం కనిపిస్తే ఈ మధ్య రాసిన కవితల్లో తాత్విక చింతన, ఒక నిర్వేదం కనిపిస్తాయి. కవితలతో పాటు కేవలం స్త్రీ మాత్రమే రాయగల కొన్ని సున్నితమైన మానవ సంబంధాలతో కూడిన కవితాత్మక వచనాలు కూడా ఈ పుస్తకంలో చేర్చారు. అక్కడక్కడా కవితలు మరింత సరళంగా, మూర్తంగా ఉంటే బావుణ్ణనిపించినా ఆ వివరాల్లోకి పోబోవడం లేదు. అదీకాక ముందుమాట రాసేవాడు కవికీ పాఠకుడికీ మధ్య ఎక్కువసేపు ఉండకూడదు.

“తనువుని తొలిచిన
తొలకరి మొలక
తరువుగా మారాలని
తడిమట్టి తపస్సు” (నిర్వేదన)

ఆ తడిమట్టి తపస్సుతోపాటు, ఈ కవయిత్రి తపస్సు కూడా ఫలించాలని ఆకాంక్షిస్తూ..

- మూలా సుబ్రహ్మణ్యం,

బెంగుళూరు, 12-6-12.

# ఇవీ మెట్లు....


కోనేట్లో స్వాతి కిరణాలు............................................3

1. వర్షోల్లాసం............................................9

2. సుప్రభాత రాగాలు..................................10

3. ప్రియమైన తాతయ్యకు... .......................11

4. మరోసారి...........................................12

5. దృశ్యాదృశ్యాలు .....................................13

6. అవ్యక్తం .............................................15

7. రెప్పపాటు మాటలు ..............................16

8. ఇదిగో... మళ్ళీ ఇప్పుడే..........................17

9. పూలు – ముళ్ళు ..................................18

10. రహస్యం .............................................19

11. మలి సందెల్లో... ...................................20

12. శరచ్చంద్రిక.........................................21

13. ఏకాంతం ............................................22

14. అంతర్వాహిని.......................................23

15. తన్మయి .............................................24

16. ఒకానొక చోట .....................................25

17. సింధువు............................................26

18. నాన్పృషిః ... 28
19. 'మోహ'మాటాలు 30
20. ప్రాప్తం 31
21. తమకరందం 32
22. ఇప్పుడెందుకిలా? 34
23. నిర్వేదన 35
24. లావానలం 36
25. తెల్లరంగు సీతాకోకచిలుకలు 38
26. సమీప దూరాలు 39
27. ప్రేరణ 41
28. అసంబద్ధం 44
29. హృదయము సంకెల జేసి 48
30. ఇది వెన్నెల మాసమనీ 51

# 1. వర్షోల్లాసం

ఒక చిరు చినుకు రాలినప్పుడు
నా పసి మనసు పరుగులు తీస్తుంది.
మెరుపు మెరవగానే
ఉలికిపాటుతో ఉద్విగ్నపడుతుంది.

కిటికీ తెరిచానో లేదో
మనసు కూడా తడిసి ముద్దబంతవుతుంది.
చూరు కింద మా తెల్ల కోడి
రెక్కల కింద పిల్లల్ని ప్రేమతో తడిపేస్తుంది.

నేను నాటిన విత్తనం
ఆరుబయట మొలవటానికి ఆరాటపడుతుంది.
వాన వెలుస్తుండగానే
స్మృతుల రంగులన్నీ హరివిల్లుగా మారిపోతాయి.

(1998)

# 2. సుప్రభాత రాగాలు

ప్రతి ఉషోదయానా ఇలాగే

మెలకువలు పలకరిస్తున్నాయి

బాల భానుడి భావ గీతాల పలకరింతతో

ప్రతీ కులాయంలో కువకువలు కలవరిస్తున్నాయి.

ప్రతి అరుణోదయానా ఇలాగే

మయూఖ రేఖలు పరచుకుంటున్నాయి.

మసక తెరల చాటున నీహారిక కరిగిపోగానే

తుషార స్వప్నాలు నునుసిగ్గుతో తరలిపోతున్నాయి.

ప్రతి శుభోదయానా ఇలాగే

ఈ లోగిలిలో తన్మయత్వాలు గవాక్షాలు దాటి ఎగిరిపోతున్నాయి.

(1999)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1298**

* * *